---

అపాయమ్ము దాటటానికి ఉపాయమ్ము కావాలి అంధకారం అలిమినపుడు వెలుతురుకై వెదకాలి

ముందు చూపు లేనివాడు ఎందులకు కొరగాడు సోమరియై కునుకువాడు సూక్ష్మమ్ము గ్రహించలేడు

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా ॥2॥ ఆ మత్తులోన పడితే గమ్మత్తుగ చిత్తవ్వుదువురా

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా

జీవితమున సగభాగం నిద్దురకే సరిపోవు ॥2॥ మిగిలిన ఆ సగ భాగం చిత్త శుద్ధి లేక పోవు

అతి నిద్రా లోలుడు తెలివి లేని మూర్ఖుడు ॥2॥ పరమార్థం కానలేక వ్యర్థంగా చెడతాడు

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా

సాగినంత కాలం నా అంత వాడు లేడందురు సాగక పోతే ఊరక చతికిలబడిపోదురు

కండబలం తోటే ఘన కార్యం సాధించలేరు బుద్ధి బలం తోడైతే విజయమ్ము వరింపగలరు

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా

చుట్టుముట్టు ఆపదలను మట్టుబెట్ట బూనుమురా ॥2॥ పిరికితనం కట్టి పెట్టి ధైర్యం చేపట్టుమురా

కర్తవ్యం నీ వంతు కాపాడుట నా వంతు ॥2॥ చెప్పటమే నా ధర్మం వినకపోతే నీ ఖర్మం

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా ఆ మత్తులోన పడితే గమ్మత్తుగ చిత్తవ్వుదువురా

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా

www.tellugulyrics.org



Contributed By: Narayana Swamy